మెదడుకు మేత.. చేస్తారా?

# కరెంట్ మీటర్

**1** ఖేలో ఇండియా యూత్ గేమ్స్, పారా గేమ్స్ 2025కు ఏ రాష్ట్రం ఆతిథ్యం ఇవ్వనుంది?

**2** ఇటీవల ఇండియా ఏ నాలుగు ఐరోపా దేశాలతో స్వేచ్ఛా వాణిజ్యానికి సంబంధించిన ఆర్థిక వాణిజ్య భాగస్వామ్య ఒప్పందం (ట్రేడ్ అండ్ ఎకనమిక్ పార్టనర్‌షిప్ అగ్రిమెంట్) చేసుకుంది?

**3** దేశంలోని మొదటి రాజ్యాంగ సంగ్రహాలయం (కాన్‌స్టిట్యూషన్ మ్యూజియం)ను ఏ విశ్వవిద్యాలయంలో ప్రారంభించారు?

**4** భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ఇటీవల తొలిసారి రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకొన్న రాష్ట్రం ఏది?

**5** అమెరికా దేశ అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన ట్రంప్, తన కార్యవర్గాన్ని సన్నద్ధం చేసుకుంటున్నారు. అందులో భాగంగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ తదుపరి డైరెక్టర్‌గా భారతీయ మూలాలున్న వ్యక్తిని నియమించారు. ఆయన పేరు ఏమిటి?

**6** పాన్ కార్డు సర్వీసుల డిజిటలైజేషన్‌తో పాటు పాన్‌కి సంబంధించి అన్ని పోర్టల్లను ఒకేతాటి మీదకు తీసుకువచ్చేందుకు, ఆదాయ పన్ను చెల్లింపుదారుల సులభ వినియోగం కోసం కేంద్ర ప్రభుత్వం సరికొత్త ప్రాజెక్టును ప్రారంభించింది. దాని పేరు ఏమిటి?

**7** ఇటీవల ఏసీసీ (ఏషియన్ క్రికెట్ కౌన్సిల్) మీడియా రైట్స్‌ను ఏ టెలివిజన్ సంస్థ దక్కించుకుంది. 2024-31 సంవత్సరాలకు ఈ హక్కులు తీసుకుంది. ఇక మీదట ఆసియాలో జరిగే అన్ని క్రికెట్ మ్యాచుల లైవ్‌లనూ భారత్‌కు చెందిన ఈ చానెల్ ద్వారానే వీక్షించగలం.



**8** ఐపీఎల్ 2025కు ఎంపికైన అత్యంత పిన్నవయస్కుడైన క్రికెటర్ ఎవరు? బీహార్ రాష్ట్రానికి చెందిన ఇతని వయసు కేవలం 13 సంవత్సరాలు.

**9** బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్షిపణుల తయారీ సంస్థ 'బ్రహ్మోస్ ఎయిరోస్పేస్'కు కొత్త చీఫ్‌గా ఇటీవల నియమితులైన వ్యక్తి ఎవరు?

**10** భారత్‌లో అతి ఎక్కువ పారితోషికం తీసుకుంటున్న టాప్ 10 నటుల జాబితాను ఇటీవల ఫోర్బ్స్ పత్రిక విడుదల చేసింది. అందులో ఒక సినిమాకు రూ.300 కోట్లను తీసుకుని మొట్టమొదటి స్థానంలో నిలిచాడు ఓ టాలీవుడ్ హీరో. ఎవరతను?




## జవాబులు

1. బీహార్ (ఏప్రిల్)
2. స్విట్జర్లాండ్, ఐస్‌ల్యాండ్, నార్వే, లైచెస్టైన్
3. ఓపీ జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ (సోనిపట్, హర్యానా)
4. జమ్ము కాశ్మీర్ (నవంబరు 26)
5. జై భట్టాచార్య
6. పాన్ 2.0
7. సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్స్ ఇండియా
8. వైభవ్ సూర్యవంశీ
9. డాక్టర్ జయతీర్థ రాఘవేంద్ర జోషి
10. అల్లు అర్జున్ (బన్నీ)